www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 25 జనవరి 2023



జిజిహెచ్‌లో రోగుల ఆర్తనాధాలు..!

నెల్లూరు సర్వజన ప్రభుత్వాస్పత్రిలో రోగులు ఆర్తనాధాలు చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన ఆస్పత్రిలో నాలుగంతస్తుల్లో లిఫ్ట్ 20 రోజులుగా పనిచేయడం లేదు..రోగులు, వారి సహాయకులు కిందకు పైకి ఎక్కిదిగలేని నానా అవస్థలు పడుతున్నారు. ఆర్థోపెడిక్ విభాగం 4వ అంతస్తులో ఉండడంతో గాయపడ్డవారి పరిస్థితి అత్యంత దయనీయంగాఉంది. లిఫ్ట్ నిర్వాహకులకు బిల్లులు పెట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ప్రయివేటు ఆస్పత్రులకు ఫీటుగా నడుపుతామని గొప్పలు చెబుతోన్న అధికారపార్టీ నేతలు, అధికారులు ఎవరూ కనిపించడం లేదు. అసుపత్రి అభివృద్ధి కమిటీ పేరుతో హంగామా చేసే అధికారపార్టీ నేతలు ఒక్కరూ కనిపించడం లేదు. ఆస్పత్రిలోని అనేక విభాగాలు నిర్వహణలోపం కారణంగా కోట్లాది రూపాయాల పరికరాలు మూలనపడ్డాయి. నెల్లూరు జిజిహెచ్ నిర్వహణ లోపం అక్కడ పనిచేసే డాక్టర్లు, సిబ్బంది, రోగులను నానా అవస్థలు పెడుతోంది.

- 20 రోజులుగా పనిచేయని లిఫ్ట్
- ఇంటి దారిపడుతోన్న రోగులు
- నిద్రావస్థలో అధికారులు

ఉంటే ఉన్న రోగులు కూడా ఇంటి బాట పడుతారని తెలుస్తోంది. ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని ఈ సమస్య పరిష్కరించాలని సిబ్బంది. రోగులు, బందువులు కోరుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు సర్వజన ప్రభుత్వాస్పత్రిలో రోగులు అనేక ఇబ్బం దులు పడుతున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన అనేక విభాగాలకు ఉపయోగించే అత్యంత ఆధునిక పరికరాలు నిర్వహణ లేక మూలపడ్డాయి. 20 రోజుల నుంచి ఆసుపత్రిలో లిఫ్ట్ పనిచేయడం లేదు. నెల్లూరు మెడికల్ కాలేజ్‌కి అను బంధంగా సుమారు రూ.380 కోట్లు ఖర్చుపెట్టి ఆసుపత్రి, మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారు. నూతన ఆసుపత్రిలో 8 లిఫ్ట్‌ల వరకు ఉన్నాయి. నాలుగు అంతస్తులున్న ఇక్కడ లిఫ్ట్ కీలకమైనది. నాలుగో ఆంతస్తులో ఆర్థోఫిడిక్ విభాగం ఉంది. జిల్లాలో దెబ్బలు తగిలి, ఎముకలు విరిగిన వారిని ఇక్కడే ఉంచు తారు. 2,3 అంతస్తుల్లోనూ కీలకమైన విభాగాలు న్నాయి. ప్రతి రోజూ వెయ్యి మంది రోగులు ఒపిగా వస్తున్నారు. మరో వెయ్యి మంది ఇన్ పేషింట్‌గా ఉన్నారు. 250 మంది డాక్టర్లు, 100 మంది సిబ్బంది, 350 మంది వరకు నర్సులు ఇక్కడ పనిచేస్తున్నారు. ఎంతో ఆధునిక హంగులతో నిర్మాణం చేసిన ఇక్కడ అందరి కదలికలు లిఫ్ట్ ద్వారానే సాగాల్సి ఉంటుంది. ఇక్కడ లిఫ్ట్ కంపెనీకి నిర్వహణ కోసం బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు రూ.20 లక్షల వరకు బిల్లులు పెండింగ్ ఇవ్వాల్సి ఉండడంతో ప్రభుత్వం నుంచి అవి రాకపోవడంతో ఇబ్బం దులకు గురిచేసినట్లు తెలు స్తోంది. అప్పుడప్పుడు ఒకటో, రెండో పనిచేసినట్లు తెలిసింది. 20 రోజుల నుంచి లిఫ్ట్ పనిచేయక పోవడంతో రోగులు, డాక్టర్లు, సహాయకులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. కింద నుంచి పైకి వెళ్లడానికి మెట్లను ఉపయోగిం చుకోవాల్సి రావడం, ఆర్థోఫిడ్ రోగులు కిందకు, పైకి వెళ్లలేక ఇక్కడ నుంచి ఇళ్లకు వెళుతున్నట్లు తెలిసింది. బుజబుజ నెల్లూరు, రాపూరు, అల్లూరు, కావలి ప్రాంతానికి చెందిన రోగులు ఇంటికి వెళ్లినట్లు సమాచారం. విధిలేని పరిస్థితుల్లో కొందరు అక్కడే ఉంటున్నారు. ఇంత పెద్ద సమస్య ఉన్నా ఇక్కడ పనిచేసే అధికారులు పట్టించుకోవడం లేదు. ఆసుపత్రి కమిటీ సభ్యులు ఎక్కడున్నారో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లలేదు. ఎవరికి చెప్పాలో తెలియక రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి నిధులు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. పరిస్థితి ఇలానే

నిర్వహణ నిర్లక్ష్యం..!

నెల్లూరు సర్వజన ఆసుపత్రి నిర్వహణ నిర్లక్ష్యం తుప్పు పట్టింది. ట్రామా సెంటర్‌లోని సిటి, ఎంఆర్ఐ స్కాన్‌లు ఎప్పుడో మూలనపడ్డాయి. ఆపరేషన్ ధియేటర్‌లో అనేక పరికరాలు చెడిపోయినా రిపేర్లకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. మత్తు విభాగంలోని ఒక్కో పరికరం రూ.25 లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేశారు. ఇక్కడున్న 8 పరికరాలు మూలపడ్డా ఇప్పటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఆసుపత్రి అభివృద్ధికి కొత్త పరికరాలు కొనుగోలు విషయం అటుంచితే, ఉన్న పరికరాలు మరమ్మతులకు నోచుకోక కోట్ల రూపాయలు విలువైన వైద్యపరి కరాలు తప్పుపట్టిపో తున్నాయి. వైద్య అధికారులు స్పందించకుంటే ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుంది.

ముగ్గురు 'గురుకులం' విద్యార్థులు అదృశ్యం

-ఎట్టకేలకు ఆచూకీ లభ్యం

-ఊపిరిపీల్చుకున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదివే ముగ్గురు బాలికలు అదృశ్యం కలకలం రేపుతోంది. గతంలో ఇదే పాఠశాలలో చదివే బాలికలు అనేక సార్లు తప్పిపోయారు. సోమవారం సాయంత్రం ఏడు గంటల నుంచి గురుకుల పాఠశాలలో చదివే పదోతరగతి విద్యార్థినులు యాకసిరి అంకిత, మల్లికా జ్యోతి, నాగమణి అనే ముగ్గురు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన పాఠశాల సిబ్బంది బాలికల తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే పోలీసులు మిస్సింగ్ కేసును ఛేదించారు. వెంకటగిరి పట్టణంలోని టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతంలో బాలికలు తలదాచుకున్నారు. సంక్రాంతి సెలవుల నుంచి సోమవారం హాస్టల్‌కు తిరిగిరావడంతో లోన్లీగా ఫీలై బయటకు వెళ్లిపో యినట్లు సమాచారం. రాపూరులో అదృశ్యమైన విద్యార్థినులు ఆచూకీ మంగళవారం లభ్యమైంది. వెంకటగిరి ఉపాధ్యాయనగర్‌లో ముగ్గురు విద్యార్థినులను పోలీసులు గుర్తించారు. వీరిని వెంకటగిరి నుంచి రాపూరు స్టేషన్‌కు తీసుకొచ్చారు.అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థినులను చాకచక్యంగా పట్టుకున్న నెల్లూరు, వెంకటగిరి, రాపూరు పోలీసు బృందాలను ఎస్‌పి విజయారావు, రాపూరు సిఐలు అభినందించారు. విద్యార్థినులను తల్లిదండ్రులకు అప్పగించారు.

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు :

నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కుళాయి, డ్రైను, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించి లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని కమిషనర్ హరిత రెవెన్యూ అధికారులకు సూచించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ అధికారులు పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, ఇప్పటికీ డిమాండ్ నోటీసులు జారీ చేయని కమర్షియల్ భవనాలను గుర్తించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. పన్ను నోటీసులను ఖాతరు చేయని మొండి బకాయిదారులను గుర్తించి వారికి సంబంధించిన ఆస్థులను జప్తు చేయాలని, కుళాయి, డ్రైను కనెక్షన్లను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ అద్దె షాపుల బకాయిలను పూర్తిగా వసూలు చేయాలని, బాకీ చెల్లించని వారిని షాపుల నుంచి వెంటనే ఖాళీ చేయించాలని సూచించారు. సమీక్షలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన అవసరం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, రోడ్డుపై అవసం ైమైన చోట ఫ్లై ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోందని, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రాణ నష్టం జరగకుండా 108, 104 సేవలు అందు బాటులో ఉంచిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ, తమను తాము మార్చుకోవాలని, అప్పుడే మార్పు కనిపిస్తుం దన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో అధికారులు గుర్తించిన సమ స్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రధానంగా ఆర్టీసీ డ్రైవర్లకు, సిబ్బందికి విశ్రాంతి తీసుకునేందుకు వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. తొలుత రోడ్డు భద్రతా వారోత్సవాల్లో చేపట్టిన కార్యక్ర మాలను, జిల్లాలో రోడ్డు ప్రమాదాల వివరాల ను, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను ఉప రవాణా కమిషనర్ శ్రీ చందర్ క్లుప్తంగా వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా మెమెంటోలను అందజేశారు. వైసిపి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఉప రవాణా కమిషనర్ చందర్, నేషనల్ హైవేస్ పిడి గోవర్ధన్, జడ్పీ సిఇఒ చిరంజీవి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పెంచల య్య, రోటరీ క్లబ్ గవర్నర్ సతీష్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి దక్షిణామూర్తి ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

మహిళలకు రక్షణ కరువు

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో మంగళవారం రెండో రోజు నిర్వహించిన క్లాసుల్లో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడారు.మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ప్రభుత్వం సాను కూలంగా స్పందించడం లేదన్నారు. ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ మహిళలపట్ల ఓ అధికారి లైంగిక వేధింపులకు పాల్పడడం బయట కొచ్చిం దన్నారు. దీనిపై ప్రభుత్వం కనీసం విచారణ చేపట్టకపోవడం అన్యాయ మన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యం నింపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మహిళలకు అందిస్తున్న పింఛన్ల లోనూ ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాలు అన్యా యానికి గురిచేస్తున్నా యన్నారు. మహిళలను చైతన్యం చేయుటకు రాజకీయ అవగాహన కల్పించేలా ఐద్వా కృషిచేస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శివ కుమారి, ఎస్‌కె. మస్తాన్‌బీ, నాయకులు మున్వర్ సుల్తాన్, ఎం. ప్రమీల, ఎస్‌కె. షంషాద్, ఎస్.వరలక్ష్మి, జి.శ్యామల, కె.పద్మ, ఎన్‌వి. సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని కష్ణపట్నం సిఐ కె. వేమారెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పుర స్కరించుకొని మంగళవారం తోటపల్లి గూడూరులో పోలీసులు ట్రాఫిక్ నిబం ధనలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేమారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే ప్రతి ఏడాది జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. పోలీసులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. పోలీసులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

రాముకు ఘన నివాళి

వెంకటాచలం :విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో పనిచేస్తున్న ఆచార్య రాము అకాల మరణం బాధాకరమని పలువురు విచారం వ్యక్తం చేశారు. కాకు టూరులోని విక్రమ సింహపురి యూని వర్సిటీలో అధ్యాపక, అధ్యా పకేతరులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మంళవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సుందరవల్లి మాట్లాడుతూ ఆచార్య రాము దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ చివరి వరకు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ నిరంతరం శ్రమించా రన్నారు. అలాంటి నిబద్ధత కలిగిన ఆచార్యుడిని కోల్పో వడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజ నాలను వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది రాము సేవలను కొనియాడారు. ఆచార్య రామచంద్ర రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య విజయా నంద కుమార్ బాబు ఉన్నారు.

డిగ్రీ పరీక్షలకు 52 మంది గైర్హాజరు

ప్రజాశక్తి -వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో మంగళవారం జరిగిన డిగ్రీ పరీక్షలకు 52 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వహణ అధికారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కోవిడ్ ప్రమాదాల హెచ్చరిక నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మాస్కులు ను తప్పనిసరి చేస్తూ భౌతిక దూరం పాటిస్తూ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -కందుకూరు :ఆంధ్ర ప్రదేశ్ దళిత రైతు ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు గుంటగాని పేతురు, కందుకూరు డివిజన్ పరిధిలోని ఏపిడిఆర్ఎఫ్ సంఘ సభ్యులు కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ఎస్. శోభికని కలిసి దళితుల భూసమస్యల గురించి మంగళవారం వివరించారు. సబ్ కలెక్టర్ శోభిక మాట్లాడుతూ దళితులకు ఎటువంటి భూ సమస్య వచ్చిన తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కందుకూరు డివిజన్ అధ్యక్షులు రెనామాల అయ్యన్న, కొండేపి మండల అధ్యక్షులు పల్లపు వెంకట నారాయణ, కందుకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి కోట కోటేశ్వర రావు, కందుకూరు డివిజన్ బీసీ అధ్యక్షులు కుంచా మాధవ రావు, కందుకూరు టౌన్ అధ్యక్షులు మంచికలపాటి మాల్యాద్రి, కందుకూరు డివిజన్ యూత్ అధ్యక్షులు జడ వీరాస్వామి, కందుకూరు డివిజన్ ఉపాధ్యక్షులు పర్సు యలమంద, కందుకూరు టౌన్ యూత్ అధ్యక్షులు వంకాయలపాటి రమేష్, రూరల్ మహిళ అధ్యక్షురాలు బిసుశీల పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..

ప్రజాశక్తి -కందుకూరు : :కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కందుకూరు పట్టణంలోని 27వ వార్డు పడమర వడ్డెపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, స్థానిక నాయకులు కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కష్ణ, తన్నీరు సుధాకర్, చీతిరాల గోపాల్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ,పాల్గొన్నార.

ఉలవపాడు :కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో ఉలవపాడు మండలం పెదపట్టపుపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేయడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పరిపాలనపై మాట్లాడారు.గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆవుల రఘురామయ్య, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ సభ్యుడు అమ్మనబ్రోలు మాధవరావు, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ మట్టెపు సురేంద్ర, బూత్ కన్వీనర్ ఆవుల బాబు, ఆవల శివ, తూపిలి అంకయ్య, తూపిలి శీను, కొండూరి వాసు, పుల్లా కోటయ్య, కటారి రఘు, వాయిల రామరాజు ఉన్నారు.

ఉపకార వేతనాలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్ర కమిటీ నిలిపివేసిన మైనార్టీ స్కాలర్‌షిప్స్, ఫెలోషిప్లను తిరిగి అందజేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరుతూ మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌కు జిల్లా ఆవాజ్ కమిటీ నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం మాజీ మంత్రి అనిల్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఆవాజ్ కమిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా మైనార్టీలు ఉన్నత విద్యకు దూరం అవుతారని, పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని మైనార్టీ స్కాలర్‌షిప్స్, ఫెలోషిప్లను యధాతదంగా కొనసాగించాలని కోరారు. వినతి పత్రం

స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు పి. అనిల్ కుమార్ స్పందించి ఈ విష యాన్ని సీఎం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని తెలిపారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్, నగర్ కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్, షేక్ రియాజ్, సాదిక్, షఫీ పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి -కందుకూరు :34 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో చివరి రోజు మంగళవారం కందుకూరు జెడ్.పి.పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో రహదారి భద్రత పై వ్యాసరచన పోటీలను కందుకూరు మండల ఎం.ఈ. ఓ ఎస్ వెంకటేశ్వర నాయక్, హెచ్.ఎమ్ డి. అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలుర, బాలికలకు కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ చే బహుమతులు ప్రదానం చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎం.వి.ఐ రఫీ స్కూల్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి పై వెళుతున్నప్పుడు రహదారి దాటుతున్నపుడు తగుజాగ్రత్తగా ఇరువైపులా చూసి వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరముల వయస్సులోపు పిల్లలు వాహనములు నడుపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎం.ఈ. ఓ ఎస్ వెంకటేశ్వర నాయక్ విద్యార్థులను ద్దేశించి ట్రాఫిక్ నియమనిబంధనల పై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహనా ఉండాలని తెలిపారు. హెచ్.ఎమ్ డి. అనురాధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యతో పాటు ముఖ్యముగా రహదారి భద్రత పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఘనంగా బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం బాలికా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రామానుజయ్య బాలికా దినోత్సవం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను విదార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు అహ్మద్ బాషా మాట్లాడారు.

పొదలకూరు : పట్టణంలోని శ్రామిక నగర్, నర్సారెడ్డి కాలనీలలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడ టీచర్లు సుమతి, లక్ష్మీ, సచివాలయ మహిళా పోలీస్ అశ్వినీ విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. అంగన్వాడీ టీచర్లు సుమతి ,లక్ష్మీ పాల్గొన్నారు.

నెల్లూరు :బాలికల రక్షణకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు అమలు చేసిన రోజు జాతీయ బాలిక దినోత్సవానికి సార్థకత చేకూరుతుందని సెట్నెల్ సిఈఓ డి.పుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం కొండాయపాళెం నగర ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం , సేట్నల్ విభాగం వారు సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి నటువంటి సెట్నెల్ సిఈఒ డి పుల్లయ్య నెహ్రూ యువ కేంద్రం యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి మాట్లాడారు.

కందుకూరు :జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరు టి ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ఆడపిల్లల ఎదుగుదలకు సమాజంలో లోని ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఉద్ధాటించారు .**ఉలవపాడు :**ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం మంగళవారం నిర్వహించబడింది. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ సుజాత మాట్లాడుతూ సమాజంలో బాలికల, స్త్రీ ల పరిస్థితులు నాటికి నేటికి ఏవిధంగా మారాయో సవివరంగా వివరించి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాలను అధిరోహించిన భారతీయ మహిళల గురించి తెలిపి మీరు కూడా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని అప్పుడే సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్ష తొలగిపోతుందని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వై. సుధాకర బాబు మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, అబ్బాయులందరూ తమ ఇళ్లలో తల్లి, చెల్లి పట్ల చూపే ప్రేమాభిమానాలే ఇతరుల పట్ల కూడా చూపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉలవపాడు :ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984 నుండి 88 వరకు చదివిన పూర్వ విద్యార్థుల వారి ఉపాధ్యాయులైన ప్రసన్నాంజనేయులు, ప్రభాకర్ శర్మ, నారాయణమ్మ, జమాన్ వలి, మురళి, నాగేశ్వరరావును సత్కరించి తదుపరి వారి గత స్మతులను తలుచుకొని వారి ఆశీస్సులను పొందారు. ఈ పూర్వ విద్యార్థులను గత రెండు సంవత్సరముల నుండి కలుసుకున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

గుడ్లూరు :మండలంలోని మొగులూరు దగ్గర ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలలో పోలీస్ చట్టాలపై ఎస్సై ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. మంచి స్పర్శ చెడ్డ స్పర్శ ఎలా ఉంటుందో వివరించారు బాలికలకు పోలీసులు నిరంతరం రక్షణగా ఉంటారని ఈ సందర్భంగా ఎస్సై అన్నారు ఎవరి నుంచైనా ఇబ్బందులు పడుతూ ఉంటే స్థానిక మహిళా పోలీస్ ద్వారా స్టేషన్కు సమాచారం పంపాలని ఆయన అన్నారు. బాలికలు ధైర్యంగా చదువుకోవాలని తెలిపారు. ఎస్ ఓ సింధు లక్ష్మి సీతమ్మ ఆదిలక్

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి డంపింగ్ యార్డ్ పక్కన నివాసం ఉంటున్న వేటగిరి వెంకయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మృతిచెందగా స్థానిక ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి మంగళవారం వారి కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేశారు. పాలూరు మాల కొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. గిరిజనుడైన వెంకయ్య అనారోగ్య కారణంగా మృతి చెందగా కుటుంబీకులు దగ్గర కర్మకాండలు చేయటానికి డబ్బులు లేవని ఉప సర్పంచ్ కొండారెడ్డిని ఆశ్రయించగా ఆర్థికసాయంపై ట్రస్టు ద్వారా అందించినట్లు తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా కలిగిరి మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి పాలూరు కొండారెడ్డి టెక్నో అసోసియేషన్, పాలూరు మాల కొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తనవంతు ఆర్థికసాయం అందజేస్తున్నాడు. నిరుపేదలకు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికసాయం అందజేయడానికి ముందుంటానన్నారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న చెక్‌డ్యామ్ పూడికతీత పనులను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం బండగానిపల్లి మార్గం మధ్యలో తనిఖీ చేసి ఈ సందర్భంగా కూలీలు సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా వర్షపు నీరును పొదుపు చేసేందుకు చెక్ డ్యామ్‌లో మట్టి తొలగించే పనులు చేపట్టామన్నారు. కూలీలు సమయపాలన పాటిస్తూ పనికి తగ్గ నగదును పొందాలన్నారు. పనులు చేసే ప్రదేశంలో పనికి తగ్గట్టు కూలీలకు పనులు మెజర్మెంట్ చేసి కూలీలు గిట్టుబాటు అయ్యేలా సిబ్బంది చూడాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హరి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

విగ్రహ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న మహనీయుల విగ్రహ నిర్మాణ పనులను కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ మంగళవారం పరిశీలించారు. విగ్రహ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి కావడానికి తన వంతు సహాయం చేస్తానన్నారు. కాకర్ల సురేష్‌ను మహనీయుల విగ్రహ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, డాక్టర్ ఎలీషా కుమార్, నేలటూరి జాషువా, కలివెల బాలస్వామి, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక దర్గా సెంటర్లో శిథిలావస్థకు చేరి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాలను ట్రాన్స్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దర్గా రెండవ గేటు సమీపంలో స్తంభాలు విరిగిపోయి పడిపోయే స్థితిలో ఉన్నాయని గ్రామస్తులు తెలపడంతో స్పందించిన ట్రాన్స్కో ఏఈ నిరంజన్ పర్యవేక్షణలో నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లైన్‌మెన్లు బాలరాజు, ఓంకార్, హరిబాబు, వివిధ గ్రామాల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

'వారాహి'ని ఆపడం అసాధ్యం

ప్రజాశక్తి-జలదంకి

జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ఎన్నికల వాహనం 'వారాహి'ని ఆపడం ప్రభుత్వానికి అసాధ్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి.రామ్ చైతన్య మాట్లాడారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు తోట మురళి, మండల నాయకులు చక్రాల సురేష్, ఎస్ అరవింద్, ఎస్ కె జానీ, ఎస్ కె వహీద్, ఎస్ కె మోహీద్, పాలంకి వేణు, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

చేజర్ల మండలం, ఆదూరుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమల్ వెల్ఫేర్ ఫోర్డ్ నైట్ కార్యక్రమంలో భాగంగా జంతువుల సంరక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు జి.శేషగిరిరావు, చేజర్ల పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

టిడిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల అనంతసాగరంలో పట్టభద్రుల టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించి తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయనవెంట మండలం టిడిపి అధ్యక్షులు సడ్డ రవీందర్ రెడ్డి, పార్లమెంటరీ అధికార పార్టీ ప్రతినిధి సుబ్బరాయుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దావా పెంచలయ్య, నాయకులు పార్థసారథి నాయుడు, జంజం నారాయణ, పొంగూరు మురళి, ముక్కు నాగరత్నం, ముక్కు పుల్లయ్య, ఎస్డి అబ్దుల్ రెహమాన్, గువ్వల పెంచలయ్య, కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

మూడు ఆలయాల్లో చోరీలు

క్రైం కార్నర్

ప్రజాశక్తి-సంగం

మండలంలోని మర్రిపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ఒకే రోజు మూడు ఆలయాలలో చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని మాతమ్మ గుడి, వెంకటేశ్వర స్వామి, వెంకయ్య స్వామి ఆలయాలలో దుండగులు తలుపులు పగులకొట్టి తాళి బొట్లు, హుండీలు పగులకొట్టి నగదు చోరీ చేశారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చి చూసే సరికి తలుపులు పగులకొట్టి యుండటాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనేపోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలం, పెరుమాళ్లపాడు గ్రామంలోని నాగవరపుమ్మ ఆలయంలో దొంగతనం జరిగింది. దేవస్థానంలోని గర్భగుడి తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని 14 కాసుల పేర్లు, తాళిబొట్టు, హుండీని దొంగలు ఎత్తుకెళ్లా. పూజారి శ్రీనయ్య రోజులాగే ముందు రోజు సాయంత్రం గుడికి తాళాలు వేసి మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో గుడిలో పూజ చేసేందుకు వెళ్లగా గుడి తాళాలు పగలగొట్టి దొంగతనం జరిగిన విషయాన్ని గ్రహించి గ్రామస్తులకు సమాచారం తెలిపారు. దీంతోగుడి వద్దకు గ్రామస్తులు అందరూ చేరుకొని పరిశీలించారు. దొంగలు ఎత్తుకెళ్లిన నగలు హుండీలోని డబ్బుతో కలిపి వీటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు చేజర్ల పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుడి నిర్మించి 23 సంవత్సరాలు అవుతున్నా.. ఎప్పుడూ ఇటువంటి సంఘటన చోటు చేసుకోలేదని గుడిలో దొంగతనం జరగడంతో తమకు ఎంతో బాధగా ఉందని గ్రామస్తులు తెలియజేశారు.

బైక్ – ఆటో ఢీ

- వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి దగ్గర నేషనల్ హైవే పై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు.. రామాపురానికి చెందిన ఆటో కనియంపాడుకు చెందిన బైకు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి వారిని తరలించారు. అక్కడ వారిని పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం నెల్లూరు పెద్ద ఆసుపత్రికి తరలించారు. ఈ మధ్యకాలంలో ఈ హైవే పైన అనేక ప్రమాదాలు రోజు మార్చి రోజు జరుగుతూ ఉండడం వాహనదారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. హైవే పైన అక్కడక్కడ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. అంతేకాకుండా హైవేకు ఇరువైపున ఉన్న పల్లెల నుండి వచ్చే వాహనదారులకు సరైన సూచిక బోర్డులు గానీ ప్రమాద స్పీడ్ బ్రేకర్లు కానీ ఎలాంటివి లేకపోవడం ప్రమాదాలు ఎక్కువగా జరగటానికి కారణంగా కనిపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

కోళ్ల వ్యర్థాలతో వెళ్తున్న వాహనం పట్టివేత

ప్రజాశక్తి-మర్రిపాడు

కడప జిల్లా బద్వేల్ నుండి బుచ్చి, నెల్లూరు పరిసర ప్రాంతాలకు కోళ్ల వ్యర్థాలతో వెళ్తున్న వాహనాన్ని ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. నమోదు చేశామని తెలిపారు.

పలుచోట్ల జాతీయ బాలికల దినోత్సవం

విద్యార్థులతో మాట్లాడుతున్న శారద

ప్రజాశక్తి-కావలి : కావలి ఉమెన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారం 15వ జాతీయ బాలికా దినోత్సవాన్ని కావలి జనతాపేట లోని ఆంధ్ర కేసరి మున్సిపల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించారు. 7,8 తరగతుల విద్యార్థులకు జాతీయ బాలికా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు 2008 సంవత్సరం నుండి భారతదేశంలో జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి విద్యాలయంలో ప్రజా మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుని, బాల బాలికల మధ్య ఉన్న 82:65 అక్షరాస్యతా నిష్పత్తిని తగ్గించేందుకు ఆడ పిల్లలను చదివించాలని స్త్రీ పురుషుల మధ్య 1000:946 జనాభా నిష్పత్తిని కూడా తగ్గించాలని దీనికోసమే బాలికలను పుట్టనీయాలని, పెరగనీయాలని, చదవనీయాలని, బతకనీయాలని కన్వీనర్ శారద పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, టీచర్లు అనిల్ కుమార్, మురాజ్, కెడబ్ల్యూఎఫ్ సభ్యురాలు టి.సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆడపిల్లను బతకనిస్తే అమ్మని గౌరవం ఇంచినట్లేనని, బాలిక అంటే భారం కాదని, దేశానికీ భవిత అని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో బాలికాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకురాళ్లు డాక్టర్ "శ్రీలత, సుజలలు మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి అందమే కాదు, సృష్టికి మూలమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి వి రావు, పరిపాలనాధికారి రమేష్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని కరటంపాడు జెడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల పరిస్థితి క్రమంగా మారుతుంది అన్ని రంగాల్లోనూ మహిళల సత్తా చాటు తున్నా.. ఇప్పటికీ వివక్షను ఎదుర్కోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : బాలికల అభి ప్రాయాలకు విలువ ఇవ్వాలని వేదగర్భ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ బోల్లు రామ్మోహన్ తెలి పారు. మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అన్ని రంగాలలో బాలికలు రాణించడానికి సమాజంలోని ప్రతిఒక్కరూ సహకరించాలని వారికి పూర్తి స్వాతంత్ర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బ్రహ్మయ్య, అరుణ, గీత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలిక లకు అవగాహన అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిడిపిఒ హేన సుజన్ మాట్లాడుతూ ఆడపిల్లలు సాక్షాత్తు దేవత మూర్తులన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం సర్పంచ్ గండూరి మంజుల పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, గండూరి శ్రీనివాసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, ఆదిలక్ష్మి, రమాదేవి, సచివాలయ సిబ్బంది శ్రీవల్లి, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. బోగోలు సచివాలయం-1 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఇన్‌చార్జ్ సూపర్వైజర్ సుప్రజ, మహిళ పోలీస్ పుష్పలత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, సచివాలయ సిబ్బంది, మహిళలు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయలక్ష్మి

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బచ్చు అమరా చారిటబుల్ ట్రస్ట్ సతీష్ నాయుడు యువనేస్తం సహకారంతో మంగళవారం నిత్యావసర వస్తువులను ట్రస్ట్ అందించినట్లు ప్రిన్సిపల్ విజయలక్ష్మి తెలిపారు. బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు డాక్టర్ ఆనంద్ సాగర్, కాంట్రా సతీష్ నాయుడు యువనేస్తం కార్యనిర్వాహకుడు బాపట్ల వెంకటపతి ట్రస్టు ద్వారా ప్రభుత్వ కళాశాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు దూరప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటూ మధ్యాహ్నం భోజనం చేయకుండా ఇబ్బంది పడుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయమై ట్రస్ట్ చైర్మన్‌కు తెలియజేయడంతో వారి సహకారంతో ఫిబ్రవరి 1 నుండి కాలేజీ జరుగు చివరి రోజు వరకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ గోవాల బాల శైలజ, పిట్ల ప్రత్యూష, సభ్యులు పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని 9 తొమ్మిది సచివాలయ, రైతు భవన నిర్మాణాలు త్వరితగతిని పూర్తి చేయాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియ జేశారు. మంగళ వారం ఆయన వెన్నవాడ, కరటంపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రూ.35 లక్షలతో నిర్మితమవుతున్న సచివాలయం భవనాన్ని, రూ.22 లక్షలతో నిర్మస్తున్న రైతుభరోసాకేంద్రం నిర్మాణలను పరిశీలించారు. తరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన సంబదిత కాంట్రాక్టర్లను కోరారు. మండలంలో మహిమలూరు, అప్పారావు పాలెం, 2 సచివాలయాలు పూర్తయ్యాయని తెలిపారు. చెర్లోయడవల్లి ప్రారంభానికి సిద్ధమైందని, మరో రెండు చోట్ల కొద్ది పనుల మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఒక్క వాశిలి మినహా మిగిలి సచివాలయాలు మార్చి నాటికి దాదాపు పూర్తి అవుతాయని తెలియజేశారు. తదుపరి అయా సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డు నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపిడిఒ సూచించారు. కార్యక్రమంలో వెన్నవాడ సర్పంచ్ జగన్నాధం లక్ష్మమ్మ, సచివాలయం కన్వీనర్ దిశంచర్ల ప్రసాద్ నాయుడు కార్యదర్శులు అంకయ్య, కృష్ణ, ప్రసాద్, భాను, ఇంజినీరింగ్ సహాయకులు రుచిత, మహిళా పోలీసు సునీత పాల్గొన్నారు.

అధికారుల సంఘం అధ్యక్షునిగా ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా విద్యాశాఖ అధికారుల సంఘం అధ్యక్షునిగా మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ ఏకగ్రీవంగా ఎన్నికపై మంగళ వారం స్థానిక ఉద్యోగుల కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వృత్తే దైవంగా భావిస్తూ, తన వృత్తిపై ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తూ, మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన ఎంఇఒకు నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికా రుల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

తిప్పారెడ్డి ఇందిరమ్మకు సన్మానం

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని సచివాలయాల కన్వీనర్‌గా నియమితులైన జలదంకి మాజీ సర్పంచ్ తిప్పారెడ్డి ఇందిరమ్మను సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మంగళవారం జలదంకిలోని తిప్పారెడ్డి ఇందిరమ్మ నివాసంలో సచివాలయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు మంద సుధాకర్‌రెడ్డి, పందిటి అంజయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యనమల మహేష్ ఇందిరమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గున్నంరెడ్డి కృష్ణారెడ్డి, వాక శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులానికి టీవీ బహూకరణ

ప్రజాశక్తి-సంగం

బిసి బాలికల వసతి గృహానికి దాత రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఉద్యోగి గుత్తి సుబ్బారావు మంగళవారం రూ.14 వేల విలువ కలిగిన టీవీని బహూకరించారు. విద్యార్థుల అవసరాల కోసం హాస్టల్ వార్డెన్ మల్లీశ్వరమ్మ వినతి మేరకు స్పందించిన దాత గుత్తి సుబ్బారావు వెంటనే టీవీను అందించి అమర్చారు. ఈ సందర్భంగా దాత సుబ్బారావును సన్మానించి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్ల అభివృద్ధి కోసం ఇంకా దాతలు ముందుకు రావాలని కోరారు.

'ఉక్కు' పరిరక్షణకు ప్రజలు ఏకమవ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆర్‌డిఒకు వినతినిస్తున్న సిపిఐ నాయకులు

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకం కావాలని మున్సిపల్ ఎఐటియుసి యూనియన్ గౌరవ అధ్యక్షుడు మధు టౌన్ కార్యదర్శి హజరత్తయ్య అన్నారు. మంగళ వారం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ డాన్ని వ్యతిరేకిస్తూ ఎఐటియుసి రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కరుణ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు యామాల మధు, యూనియన్ టౌన్ కార్యదర్శి బి.హజరత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ ఉక్కు ఆంధ్రుని హక్కు అనే నినాదంతో 32 మంది విద్యార్థులు బలిదానం చేశారు. ఆనాడు పార్టీలు జెండాలు పక్కన పెట్టి సమైక్యంగా పోరాటం చేసి స్టీల్ ప్లాంట్ సాధించుకున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంకనైనా కళ్లు తెరవాలని, విశాఖ ఉక్కు ప్రయివేటుకరించే ఆలోచన మానుకోవాలని హితవుపలికారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోరాడాలని, ప్రయివేటీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించడానికి విలువైన భూములను కాజేసే కుట్ర జరుగుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు అందరూ ఏకం కావాలని ఇకనైనా నరేంద్ర మోడీ ప్రయివేటీకరణను విరమించుకోకుంటే ఉద్యమం మరింత ఉధృతంగా చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ ట్రెజరీ చెంచయ్య, వాసు, నాగేంద్ర, గోవిందు, సిపిఐ నాయకులు శేషాద్రి పాల్గొన్నారు.

సచివాలయాల్లో రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మాట్లాడుతున్న డిఎల్‌డిఒ పద్మజ

మండలంలోని గ్రామ సచివాలయంలో అందించే సేవలను మరింత పెంచి ప్రభుత్వ ఆశయాలను కాపాడాలని కందుకూరు డిఎల్‌డిఒ పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, రామాపురం, వరికుంటపాడు, తూర్పు బోయమడుగుల, సచివాలయాలను డిఎల్‌డిఒ పద్మజ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఎఎన్‌ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేయడంలో మండలం చాలా వెనుకబడి ఉందని అలాగే రైతు భరోసా టెస్ట్ నమోదు చేయడం ఇంకా ప్రారంభం కాలేదని అలాగే విద్యార్థులకు అందించే కుల ధృవీకరణ పత్రాల జారీ సైతం ఇంకా ప్రారంభం కాలేదు కాబట్టి వెంటనే సంబంధిత సచివాలయ అధికారులతో వాలంటీర్ల ద్వారా పనులు ప్రారంభించాలన్నారు. అలాగే సచివాలయాల్లో అందించే సేవలను మరింత పెంచాలని తెలిపారు. కరెంట్ బిల్లులు సైతం సచివాలయంలోనే కట్టే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయభాస్కరరావు, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, ఎంపిడిఒ కార్యాలయ జూనియర్ సహాయకులు రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు హరి శ్రీనివాసులు, విష్ణువర్ధన్‌రెడ్డి, ఖాజా మొహిద్దీన్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరుకుంటపాడు ఎంపిడిఒ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రతిఒక్కరూ హాజరవ్వాలని ఎంపిడిఒ కార్యాలయం సర్క్యులేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ విజయభాస్కర్ మాట్లాడుతూ స్థానిక ఉపాధి హామీ పథకం సభ్యులు, జెడ్‌పిటిసి, మండల పంచాయతీ, స్థానిక ప్రజా నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులందరూ గురువారం ఉదయం 8 గంటలకు ఎంపిడిఒ కార్యాలయంలో హాజరవ్వాలని ఆయన కోరారు. జాతీయ జెండా ఆవిష్కరణకు మండల అధ్యక్షురాలిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయభాస్కర్‌తో పాటు జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, మండల పరిషత్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్‌ను మండల జనసేన నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, ఉపాధ్యక్షులు షేకే రఫీ, సయ్యద్ ఫిరోజ్, ప్రధాన కార్యదర్శి షేకే ఆబిద్ అలీ కాలేషా, కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ బిలాల్, ప్రధాన కార్యదర్శి గల్లా హరితేజ, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో వైసిపికి అంతిమయాత్ర

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి అంతిమయాత్ర తప్పదని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. మంగళవారం లేబూరు గ్రామంలో ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మేళ తాళాల ఊరేగింపుతో ఘనంగా ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి త్వరలోనే అంతిమయాత్ర తప్పదన తప్పదని, ప్రస్తుత శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయని తీప్రస్థాయిలో ధ్వజమెత్తారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎన్ని కుట్రలు పన్నిన నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోలేరన్నారు. టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, చెంచు కిషోర్ యాదవ్, చేముకుల కృష్ణచ